


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 04 నవంబర్ 2025 పేజీలు 07

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్




## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్ వాడకు చెందిన రౌతు మంగమ్మ, మంచిర్యాల పట్టణం హమాలీవాడకు చెందిన



సూరం మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. ( మిగితా...2లో )

చెరువులలో చేప పిల్లలు వదిలే కార్యక్రమాన్ని

## పారదర్శకంగా నిర్వహించాలి

**- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**


2లో




## మత్స్యకారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ

**- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

మంచిర్యాల బ్యూరో,నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :




రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ( మిగితా...2లో )

## మద్యం దుకాణాల కేటాయింపు పూర్తి

**- కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో మిగిలిన మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆధ్వర్యంలో జరిగింది. మొత్తం ఆరు దుకాణాల కేటాయింపులు ఈ కార్యక్రమంలో పూర్తయ్యాయి. ఎక్సైజ్ పాలసీ-2025-27 ప్రకారం మిగిలిన 6 షాపులకు టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. ప్రక్రియ మొత్తం ఫోటో,




వీడియో రికార్డింగ్‌తో పూర్తి పారదర్శకంగా సాగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగిందన్నారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపు సదుపాయాలను వేదికపైనే కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, తగిన పోలీసు బందోబస్తు కూడా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే.రఘు రామ్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ,జిల్లా అధికారులు, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్.**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్‌కు సమర్పించారు.కడెం మండలం గంగాపూర్ గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి దత్తోజిపేట్ గ్రామ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించాలని ప్రజావాణిలో వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







ప్రజావాణి దరఖాస్తులను

## సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు.



సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సిర్పూర్ టి మండల కేంద్రంలోని అహ్మద్ నగర్ వాసులు తమ కాలనీకి 3 నెలలుగా త్రాగునీరు రావడం లేదని, నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన చౌహాన్ అశ్విని తన భర్త మరణించినందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

మిగితా. 2లో

ప్రభుత్వ మద్దతు ధరను పొందాలంటే

రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు

## తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ముధోల్ ,నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్.**

బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని





కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. ( మిగితా..2లో )

సూర్య www.suryaa.com
మంగళవారం 04 నవంబర్ 2025

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై
# ఉక్కు పాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్

**కాగజ్నగర్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం బీబ్రా గ్రామం వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురిని నిన్న ఆదివారం రాత్రి పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు. అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ఫోర్స్ బృందం ఆదివారం రాత్రి సమయంలో దహేగామ్ మండలం బీబ్రా గ్రామం పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని



పట్టుకున్నట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.5,960/-నగదు మరియు 52 పేకాట కార్డ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను దహేగావ్ పోలీస్స్టేషన్లో అప్పగించామని పట్టుబడిన వారు మొహమ్మద్ అర్షద్ తండ్రి దిన్ పాషా, నిట్టూరి దుర్గేశ్ తండ్రి బాలయ్య, దుర్గం సాయికుమార్ తండ్రి రామయ్య, మల్లబోయిన ఇస్తరి తండ్రి మల్లయ్య, నైనీ వెంకటి తండ్రి మొండి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పేకాట, జూదం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర చర్యలు తీసుకుంటున్నమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమాలకు దూరంగా ఉండి, పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఈ టాస్క్ ఫోర్స్ దాడిలో పాల్గొన్న టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐ. కె.రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, పోలీస్ కానిస్టేబుళ్లు విజయ్, రమేశ్,హెూమ్గార్డ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయబీన్, మొక్క జొన్న కొనుగోలు
# కేంద్రన్ని ప్రారంభించిన. ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ. నవంబర్. 3.సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని సహకార సంఘం వద్ద సోయబిన్ మొక్క జొన్న కొనుగోలు



కేంద్రాంను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం జగదాంబ జిన్నింగ్ స్థలాన్ని పరిశీలించారు. రైతుల సౌకర్యం కొరకుకు ధాన్యాలను ఉంచడానికి స్థలాన్ని అందుబాటులోకి తెచ్చారు.రైతుల కొనుగోలు మొదలు కానున్నదని చెప్పారు . ఎమ్మెల్యే పాటు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం

**సారంగాపూర్,నవంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని బీరవెల్లి,మలక్ చించోలి గ్రామలలో పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హది సోమవారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వరి ధాన్యం విక్రయించాలని,దళారులకు అమ్మి మోసపోవద్దని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,భూమారెడ్డి,రాజేశ్వర్, ప్రేమానంద్,మురళి,సాయన్న, బీజేపీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్,చెదలి మల్లయ్య,ఎకిలేరి భోజన్న, రమణయ్య,లక్ష్మన్,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ ఏరియా ను భారతదేశంలో మంచి గుర్తింపు తీసుకురావాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్:**
ఆర్కే న్యూటెక్ గని, ఆర్కే 6 గనిలో 5-స్టార్ రేటింగ్ ఇన్స్పెక్షన్ పనులను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్, బెల్లంపల్లి, రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్లు పర్యవేక్షణ



శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూదన్ కలిసి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటిక్ గనిలో జరుగుతున్న 5-స్టార్ రేటింగ్ ఇన్స్పెక్షన్ పనులను ఈరోజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ, నవంబర్ 5, 6 తేదీలలో 5స్టార్ రేటింగ్ ఇన్స్పెక్షన్ కు శ్రీరాంపూర్ ఏరియా నుండి ఎన్నిక కాబడిన ఆర్కే న్యూటిక్ గని, ఆర్కే 6 గనిలో చేయవలసిన అన్ని ఏర్పాట్లను తప్పనిసరిగా నిర్ణీత సమయానికంటే ముందే పూర్తి చేసి శ్రీరాంపూర్ ఏరియా భారతదేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. నవంబర్ 5, 6 తేదీలలో 5- స్టార్ రేటింగ్ కమిటీ సభ్యులు ఆర్కే న్యూటెక్ గని, ఆర్కే 6 గనులను పర్యవేక్షించనున్నారని, ఈ నేపథ్యంలో గనిలో ఏర్పాటు చేయవలసిన అన్ని ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, కార్మిక సంక్షేమ సదుపాయాలు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను సక్రమంగా సిద్ధం చేయాలని సంబంధిత విభాగాధిపతులకు సూచించారు. గని కార్యకలాపాలు పూర్తిగా 5-స్టార్ రేటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగాలని, సింగరేణి సంస్థ ప్రతిష్ఠ మరింత పెరగాలన్నది అందరి బాధ్యతగా భావించి, ప్రతి ఉద్యోగి అధికారి కృషి చేయాలని సూచించారు. అన్ని విభాగాల వారు సమన్వయంతో పనిచేసి నిర్ణీత సమయంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. 2023-24 సంవత్సరంలో సాధించిన 5-స్టార్ రేటింగ్ అవార్డులను ఈ ఏడాది కూడా కొనసాగించే లక్ష్యంతో అందరూ శ్రద్ధగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీఎం లు ఎస్ అనిల్ కుమార్, ఆనంద్ కుమార్, రవీందర్, మల్లయ్య, విజయ్ కుమార్, హరి నారాయణ, ఆర్కే న్యూటెక్ గని మేనేజర్ శ్రీనివాస్, ఆర్కే 6 గని ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస్, డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, రెస్క్యూ అధికారి రామ్మోహన్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, గని రక్షణాధికారి కె. రమేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న
# నారాయణ, ఎస్ఆర్డీజి పాఠశాలలు
### - టీబిఎస్ఎఫ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**మంచిర్యాల టౌన్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నారాయణ, ఎస్ఆర్డిజి పాఠశాలలు పరిమితికి మించి ప్రైవేట్ వాహనాలు టాటా ఎసి లలో విద్యార్థులను తరలిస్తున్నారని వేంపల్లి లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య టీబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఏవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుజన విద్యార్థి



సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు లో గల నారాయణ పాఠశాల, పద్మశాలి నగర్లోని ఎస్ఆర్ డిజి పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బస్సు లలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. మరి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫిట్నెస్ లేని, కాలం చెల్లిన బస్సులు నడుపుతున్నారు. అదేవిధంగా ప్రైవేటు వాహనాలు టాటా ఎసి లలో విద్యార్థులను తరలిస్తూ, వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఏ ఒక్క పాఠశాల టాటా ఎసి మ్యాజిక్, వాహనాలకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం పసుపు రంగు పైన వేసిన పాఠశాల పేర్లు ఉండవని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మా పాఠశాలలకు సంబంధం లేదు, తల్లిదండ్రులే వాహనాన్ని ఏర్పాటు చేసుకున్నారని తప్పించుకోవడానికి పాఠశాలల పేర్లు వాహనాలపై రాయడం లేదని అన్నారు. పరిమితికి మించి విద్యార్థులను అందులో తీసుకు వెళ్లడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. గతంలో కూడా ప్రైవేట్ వాహనాలలో ప్రయాణిస్తున్న విద్యార్థుల వాహనాలు బోల్తా కొట్టి ప్రమాదాలకు గురయ్యాయని గుర్తుచేశారు. రసూల్ పల్లెలో ప్రైవేట్ స్కూల్ టాటా ఎసి మ్యాజిక్ బోల్తా కొట్టి విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారని వారు గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ప్రైవేట్ వాహనాలలో విద్యార్థులను తరలించకుండా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి, ఇట్టి వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమాఖ్య టీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, టీబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే పాషా, మండల నాయకులు సాత్విక్, అభిలాష్, రమేష్, అజయ్, సురేష్, తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# నస్పూర్ లో చైన్ స్నాచింగ్

**నస్పూర్, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్లో చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. రెడ్ స్కూటీపై ఇద్దరు దొంగలు మహిళ గొలుసు అపహరించి పరార్ అయినారు.వివరాలలోకి వెళితే నస్పూర్ కూరగాయల మార్కెట్ సమీపంలోని గణేష్ నగర్ కాలనీలో నివసించే రేడియంట్ స్కూల్ టీచర్ చేవెళ్ల సరస్వతి, ఆదివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో నడుచుకుంటూ వెళ్తుండగా,రెడ్ కలర్ స్కూటీపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఆమె మెడలో ఉన్న రెండు తులాల నర చైన్ను కట్ చేసి పారిపోయారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న నస్పూర్ సీఐ అశోక్, ఎస్సై ఉపేందర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా ఫుటేజ్ సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

## ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు
# వెంటనే విడుదల చేయాలి
### - విద్యా సంస్థల సమైక్య

**మంచిర్యాల టౌన్, నవంబర్ 3,సూర్య మేజర్ న్యూస్:**
గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు ఇవ్వకపోవడం వల సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల సమైక్య (ఫతి) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్,ఎంబీఏ,ఎంసీఏ,బి.ఎడ్,డీఎడ్ ఫార్మసీ, పాలిటెక్నిక్, లా కాలేజీలు నిరవధిక బంద్ చేపట్టాయి.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని అన్ని డిగ్రీ అండ్ పీజీ నర్సింగ్, డిఎడ్ కళాశాలలు నిరవధిక బంద్ లో పాల్గొన్నాయి. కళాశాలల అధ్యాపకులు,యాజమాన్యాలు కళాశాలలు మూసివేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాలలకు రావలసిన పూర్తి ఫీ రియంబర్స్మెంట్ బకాయిలు ఇచ్చేవరకు కళాశాలలు తిరిగి ప్రారంభించ బోమని యాజమాన్యాలు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ యాజమాన్య సంఘం అధ్యక్షులు పి ఉపేందర్ రెడ్డి,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా యాజమాన్య సంఘం అధ్యక్షులు ఎస్వీ రమణ,శ్రీహర్ష డిగ్రీ కళాశాల చైర్మన్ పల్లె భూమేష్, వి వి డి సి కళాశాల కరస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్, వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పి మల్లేష్,సివి రామన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీ. నర్సయ్య,వివిధ కళాశాలల యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనలకు లోబడి కొనుగోలు జరపాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల (తాండూర్ )నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్ :

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సి సి ఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎనిమిది మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**తలమడుగు నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్:**



తలమడుగు పోలీసులకు చిక్కిన 8 మంది పేకటరాయులు. వివరాల్లోకి వెళ్ళగా మండలంలోని కుచులాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై రాధిక వారి సిబ్బందితో కలిసి ఆ చుట్టుపక్కల వెతకగా ఓ చోట ఎనిమిది మంది పేకాట ఆడుతూ పట్టుబడ్డారు వారిపై కేసులు నమోదు చేశారు. వారి వద్ద రూ.4790తో పాటు నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాధిక వెల్లడించారు.

## ప్రజావాణిలో రెండు దరఖాస్తులు


జన్నారం, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలు పరిష్కరించడానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం వివిధ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించారు. పొనకల్ పంచాయతీ పరిధిలో గల శ్రీలంక కాలనీలో ఉన్న



అంగన్వాడి కేంద్రాన్ని ఇతర ప్రాంతానికి తరలించాలని అదేవిధంగా ఇదే కాలనీలో విషర్ భగీరథ నీరు రావడంలేదని వెంటనే సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డిలు తెలిపారు. ఈ ప్రజావాణిలో వ్యవసాయ అధికారిని కస్తూరి సంగీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, బీసీ హాస్టల్ వార్డు రమేష్, విద్యాశాఖ ఎమ్మార్పీ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు వినతి పత్రం

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్** : బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్‌తో మండల తహసీల్దార్ రమేష్ కు సోమవారం న వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా 42 శాతం రిజర్వేషన్ అమలు కు పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ,సాధన సమితి జిల్లా అధ్యక్షులు, అనెల లక్ష్మణ్ బీసీ జేఏసీ ఇచ్చోడ మండల అధ్యక్షులు నరాల రమణయ్య ప్రధాన కార్యదర్శి పిల్లి నరేష్ అరుగుల గణేష్ బిజెపి పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షులు తెహారే రమేష్ జేఏసీ ఇచ్చోడ కోశాధికారి కాటోజు వేణుగోపాల్ శ్రీనివాసు యాదవ్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పొనకంటి శేఖర్ మచ్చ పోశెట్టి అన్నేల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# రోడ్ల వెడల్పు పేరుతో ఎమ్మెల్యే షాపులు కూల్చి వేయించడమేనా అభివృద్ధి

### - ఎవరూ నష్టంపోకుండా పునరావాసం కల్పించాలి
### - మున్సిపల్ కమీషనర్ తీరుపై
### మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మండిపాటు

**బెల్లంపల్లి, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్:**



ప్రజలకు వ్యాపారులకు నష్టం లేకుండా బెల్లంపల్లి పట్టణంలో రోడ్లు వెడల్పు చేస్తే సహకరిస్తామని కానీ నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ కమిషనర్‌తో షాపులు దుకాణాలు కూల్చివేయించడమేనా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేస్తున్న అభివృద్ధి అని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రశ్నించారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలో షాపులు, దుకాణాలు కూల్చివేత గురై రోడ్డున బాధితులను పరామార్శించి, కాంటా చౌరస్తా ప్రాంతాన్ని ఆయన పరిశీలించి తాను ఉన్నాను మీరు భయపడవద్దని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో అటు ఇండ్లను రోడ్ల వెడల్పు పేరుతో దుకాణ సముదాయాలను కూల్చివేయించడం దుర్మార్గం అన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా షాపులు దుకాణాలు టెలాలు కోల్పోయిన వారికి తక్షణ పునరావాస చర్యలు చేపట్టాలని ఆయన జిల్లా కలెక్టర్ ను స్థానిక ఎమ్మెల్యేను దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు. ఈ విషయంపై చిన్నయ్య మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తో టెలిఫోన్ లో మాట్లాడారు. ఇష్టం వచ్చినట్లుగా రోడ్డు వెడల్పు పేరుతో షాపులను కూల్చేస్తే ఊరుకునేది లేదని, ప్రజాప్రతినిధులు నేడు ఉంటారు రేపు మారుతారు కాని అధికారులు ఎప్పటికైనా ఉంటారని అలాంటప్పుడు ప్రజలకు అధికారులు మేలు చేయాలే తప్ప ప్రజా ప్రతినిధుల మాటలు నమ్మి కూల్చివేతలు ఏంటని దుర్గం చిన్నయ్య ప్రశ్నించారు. అంతా తన ఇష్టానుసారం చేయలేదని ఎమ్మెల్యే చెప్తేనే కూల్చివేతను చేయించానని కమిషనర్ చెప్పాడని దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన వారికి పునరావాసం కల్పించకుంటే బాధితలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడతానని ఇందుకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. దుర్గం చిన్నయ్య వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నూనేటి సత్యనారాయణ, నాయకులు సబ్బని అరుణ్ కుమార్, అలీ, ఎస్డీ వాజిద్, మద్దెల గోపి, బండారి ఓదెలు, పలువురు బాధితులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్** : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన అరికెలా శంకర్ తనకు ట్రాక్టర్ లోన్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు.సిరికొండ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన అశోక్ తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగం ఇపించమని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండలం రాగపూర్ గ్రామానికి చెందిన టెకం భీము తమ గ్రామానికి సి సి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### సోయాకొనుగోలు
# కేంద్రాన్ని ప్రారంభించిన
## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బేల, నవంబర్3, సూర్య మేజర్ న్యూస్ :**

పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో సోయా కొనుగోలును ఎమ్మెల్యే ప్రారంభించారు. తూకం కాంట కు ప్రత్యేక పూజలు చేసి, పంటను తీసుకువచ్చిన రైతును శాలువాతో సత్కరించారు. పత్తి, సోయా సాగు కాకుండా ఇతర పంటల మార్పిడి పై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ విలాస్ పటేల్, మార్కెట్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కొరకే రోడ్ల వెడల్పు

**- షాపులు కోల్పోయిన వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది**
**- కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య స్పష్టీకరణ**



**బెల్లంపల్లి, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలో రోజురోజుకు జనాభా పెరగడంతో పాటు వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతున్నందున ప్రజల సౌకర్యార్థమే పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య చెప్పారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టినట్లు సోమవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు నాటి పాలకులు బెల్లంపల్లి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల బాగోవులు పట్టణ అభివృద్ధిని పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ వారి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్యే వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి 23 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చారని వాటితో పట్టణంలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. మరికొన్ని అభివృద్ధి పనులు మున్సిపాలిటీలో

కొనసాగుతున్నాయని అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రధాన రహదారి రోడ్డు వెడల్పుకు రూ,, 7 కోట్ల తో బెల్లంపల్లి మున్సిపాలిటీలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.అంతేకాకుండా పట్టణాభివృద్ధికి తాజాగా మరో 18 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధికీ కృషి చేస్తున్నారని మల్లయ్య పేర్కొన్నారు. ప్రధాన రహదారికి కాల్ టెక్స్ ఫ్లైఓవర్ నుంచి కాంట్రాక్ట్ చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు మూడు కోట్ల 70 లక్షలతో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా కాలువల నిర్మాణం, రూ,, 50 లక్షలతో పోచమ్మ చెరువు పార్కు అభివృద్ధి, పట్టణంలో రూ,,2 కోట్లతో చౌరస్తాల అభివృద్ధి,ఏఎంసీ,మున్సిపల్, గాంధీ చౌరస్తాల ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మరో 50 లక్షలు కూరగాయల మార్కెట్ వద్ద పార్కింగ్ షెడ్ల ఏర్పాటు కోసం, రూ,, 50 లక్షలు గాంధీచౌక్ నుంచి కొత్త బస్టాండ్ వరకు మురికి కాలువల నిర్మాణం మిగతా నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపడతారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల శంకర్, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు భూపెల్లి రాజేశ్వర్, కంకటి శ్రీనివాస్, మిన్సిపల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్, బండి రాము, అల్లం కిషన్, హరీష్, డీపీ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు
## చిరస్మరణీయమైనవి .. ఎంపీ నగేష్

**ఆదిలాబాద్ నవంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**



దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషి అపారమైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దేశం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని ఎం పి నగేష్ పేర్కొన్నారు.వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి యువతలో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో ఎన్వైకే యూత్ అధికారి శైలి బెలాల్, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ప్రవేట్ డిగ్రీ కళాశాలల బంద్, నిరసన కార్యక్రమలు

**ఆదిలాబాద్ నవంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రవేట్ ఉన్నత విద్య సంస్థల పిలుపు మేరకు ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ డిగ్రీ కళాశాలల్ని బంద్ చేసి నిరసన తెలపడం జరిగింది గత కొన్ని



సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థుల ఫీజురియింబుర్స్మటంట్ చెల్లించక కాలయాపన చేస్తుందని తక్షణమే ఫీజు రియింబుర్స్మటంట్ చెల్లంచాలని లేకపోతే నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేయడం జరుగుతుందని విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు విద్యార్థులతో పాటు వారి తల్లి తండ్రులు కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలనీ విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి విద్యార్థులను మరియు ప్రైవేట్ కళాశాలలను ఆదుకోవాలని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
### - కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ (నవంబర్ 3)సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి



ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను సమీక్షించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించి, విద్యార్థులకు కలిపిస్తున్న వసతులను పరిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదారులకు యాప్ ద్వారా మార్కెట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పేరుతో ఇసుక దోపిడీ చేస్తే కఠిన చర్యలు
### - తహసిల్దార్ తుకారం

**సిరికొండ, నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిరికొండ తహసిల్దార్ తుకారం హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో లబ్ధిదారుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం అందిందని చెప్పారు.లబ్ధిదారులు వారి ఇండ్ల నిర్మాణం కోసం మాత్రమే వైపేట్ రెవెన్యూ భూమి నుంచి ఇసుక తీసుకునేందుకు హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల అనుమతులతో రెవెన్యూ శాఖ నుంచి అనుమతులు ఇస్తున్నామని



వివరించారు.అయితే కొందరు ఆ అనుమతి పత్రాలను ఆసరాగా తీసుకొని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక వేయకుండా ఇంద్రవెల్లి, ఇచ్చోడ మండలాలకు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. అనుమతి పొందిన లబ్ధిదారులకే ఇసుక ఇవ్వాలి.ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారి వాహనాలు సీజ్‌చేసి,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగాలి
### - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ (నవంబర్ 3),సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకు జవాబు దారి కలిగి



ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించి దర్యాప్తును జరిపి, బాధితులకు న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 38 మంది ఫిర్యాదుదారులు వచ్చి నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ నేరుగా సమాచారం అందించాలన్న, సమస్యలను తెలియజేయాలన్న వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చని, జిల్లా ఎస్పీ కి నేరుగా సమాచారం తెలియజేయవచ్చును. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలైన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన, గంజాయి, గుడుంబా లాంటి సమాచారం ఏదైనా తెలియజేయవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి
### - ఎంపీడీవో జ్యోత్స్న

**వాంకిడి, నవంబర్ 3,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని రైతులు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పాటిల్ జ్యోత్స్న సూచించారు. వాంకిడి మండల పరిధిలోని బెండార, నవేదరి, ఖమానా, లెండిగూడ గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ పథకం కింద కొత్త పనుల గుర్తింపునకు గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా బెండార గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో జ్యోత్స్న మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో 90 శాతం పనులు వ్యవసాయ అనుబంధమైనవే అని తెలిపారు. రైతులు తమ పొలాల్లో అవసరమైన పనుల కోసం పంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభ ఆమోదంతో పనులు మంజూరు అవుతాయని చెప్పారు.ఎండాకాలంలో ఇప్పుడే గుర్తించిన పనుల ద్వారానే కూలీలకు ఉపాధి కల్పిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలని ఆమె కోరారు.అనంతరం ఎంపీడీవో గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఫీఓ జావీద్, ఏపీఓ శ్రావణ్ కుమార్, ఈసీ మోసిన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను నియత్రించండి
### - ఎస్పీ అఖిల్ మహాజన్

**బోథ్, నవంబర్ 3. సూర్య మేజర్ న్యూస్:**

గుడుంబా, గంజాయి నిర్మూలన తో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి నిలిపి వాటిని రూపుమపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బోథ్ సీఐగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన డి. గురు స్వామి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సీఐకి దృష్టి పెట్టాల్సిన పలు అంశాలను సూచించారు. ముఖ్యంగా బోథ్ సర్కిల్ పరిధిలో రెండు పోలీస్ స్టేషన్లో గంజాయి, గుడుంబా నిర్మూలనతో పాటు అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా విధులను నిర్వర్తించాలని సూచించారు. రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో సిబ్బంది పనితీరు, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటిస్తూ ఉండే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. కాగా బోథ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన గురుస్వామి గతంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పనిచేశారు. స్పెషల్ బ్రాంచ్ వరంగల్ నందు విధులు నిర్వర్తించారు.



# నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ





## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల (దండెపల్లి) నవంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లిలో గల వెంకటేశ్వర కాటన్ మిల్‌లో సిసి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబోద్దీన్, సి.సి.ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో



ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల లోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2.50 హెక్టర్ల కంటే ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో 2.50 సెక్టర్ల కంటే ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనప కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కమార్, ఆసిఫాబాద్ రాజసవ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి రెవెన్యూ, నీటిపారుదల, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులతో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నీటి సంరక్షణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2.50 హెక్టర్ల విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉన్న నీటి



వనరులు దాదాపు 150 వరకు ఉన్నాయని, వాటిని సర్వే చేసి మ్యాప్‌లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ నీటి వనరులు నిండడానికి గల పరిసర ప్రాంతాలు, క్యాచ్ మెంట్ ఏరియాలను సర్వే చేయాలని తెలిపారు. ఎక్కువగా నీటిపారుదల శాఖ పరిధిలో చెరువులు ఉన్నాయని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుణవంతు రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చేప విత్తనాల పంపిణికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - రాష్ట్ర మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి







**ఆదిలాబాద్ ,నవంబర్3,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో చేప విత్తనాల పంపిణీని నవంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులు, సీడ్ స్టాకింగ్ కమిటీతో కలిసి విత్తనాల పరిమాణం, నాణ్యతను పరిశీలించి పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో చేప మార్కెట్లు, స్టాళ్ల ఏర్పాటుకు భూమి గుర్తింపు పనులు వేగవంతం చేయాలని, చేపల ఉత్పత్తి పెంపు కోసం ఉత్పత్తి కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేపల పోషక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూడా అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియాంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**బేల, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్ :** మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ రాక పోవడంతో కళాశాల నడపటం చాలా కష్టంగా మారిందని ప్రవేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్ రావ్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయక పోవడంతో రాష్ట్ర డిగ్రీ, పీజీ ప్రైవేట్ కళాశాలల పిలుపు మేరకు సోమవారం నుండి కళాశాలలను బంద్ పాటిస్తున్నామని పేర్కొన్నారు.ఫీజు రియాంబర్స్మెంట్ రాకపోవడంతో అద్దె భవనాలకు బకాయిలు చెల్లించేలేక బోధన సిబ్బందికి జీతాలు ఇవ్వలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలనీ కోరారు.ఈ సమావేశంలో అధ్యాపకులు పాల్గొన్నారు.





# పలువురు కుటుంబ సభ్యులకు ఆత్రం సుగుణక్క పరామర్శ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో ఇటీవల జరిగిన మరణాలు, అనారోగ్యాలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పలువురు క ˇ ు ట ు ం బ ా ల న ు పరామర్శించారు.నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన పండరి సూర్యవంశీ అకాల మరణం పట్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త విశ్వనాధ్ అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.జామడ గ్రామానికి చెందిన వేరకడ జంగు బాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన శివనిత్వర్ విలాష్ మృతి పట్ల సంతాపం తెలిపారు.ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కంబ్లె అతిష్ కుమార్ నాన్నమ్మ ముక్తా బాయి ఇటీవల మృతి చెందాగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను సుగుణక్క పరామర్శించారు.అలాగే కాసుల వార్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.డౌలే బావు రావ్ అడ్వకేట్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.మరణించిన వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.సుగుణక్క వెంట నార్నూర్ మండలం అధ్యక్షులు లోకేండే దేవ్ రావ్, కాంగ్రెస్ నాయకులు, ఏఎంసి. డైరెక్టర్ చౌహన్ కైలాష్,మాజీ సర్పంచ్ సునీల్ జాదవ్,మానే సంతోష్, మహమ్మద్,విఠల్,అశోక్,ప్రణీత,విశాల్,రాజు, దశరథ్, సొంజీ,జావీద్,సంతోష్ జాదవ్, గోవింద్ తదితరులు ఉన్నారు.



# పంట దిగుబడి రాక రైతు ఆత్మహత్య

**తలమడుగు నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్:**

పంట దిగుబడి రాదేమో అని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన తలమడుగు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రేమేందర్ ఈ ఏడాది ఆరు ఎకరాలు వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని పంట పండించారు కానీ అధిక వర్షాల వల్ల చేతికొచ్చే పంట నేల రాలిపోవడంతో ఆ రైతు మనస్థాపానికి గురై ఆదివారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి పడి ఉండటంతో కుటుంబ సభ్యులు గమనించి అదిలాబాద్ రిమ్స్కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రైతు ప్రేమేందర్ మరణించినట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై రాధిక వెల్లడించారు.

# ప్రాజెక్ట్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న ఉపాధ్యాయుడి మృతదేహం లభ్యం

**కడెం,నవంబర్3, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోనీ కడెం ప్రాజెక్టులో శనివారం పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బ్లైండ్ ఉపాధ్యాయుడు కుంట్ల రాజశేఖర్ రెడ్డి (37) కడెం ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడగా, రాజశేఖర్ రెడ్డి నీట మునిగి గల్లంతయిన విషయం తెలిసిందే. అయితే మృతదేహం కోసం వెతకగా,సోమవారం ఉదయం కడం ప్రాజెక్టులో మృతదేహం లభ్యం కావడంతో, ప్రాజెక్టు నుండి బోటింగ్ పాయింట్ వరకు మత్స్యకారుల సహకారంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. పోస్ట్ మార్ట్ నియమిత్తం మృతదేహాన్ని పోలీసులు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు కడెం ఎస్సై సాయి కిరణ్ తెలిపారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవం

నిర్మల్ ప్రతినిధి నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నాయుడు వాడలో ఆర్యవైశ్య సంఘ భవనంనందు పట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడుగా ఆమెడ శ్రీధర్ ఆధ్వర్యంలో కమిటీ







ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్య నారాయణ, మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, పట్టణం లోని ప్రముఖులు ఆర్యవైష్యులు తదితరులు హాజరయ్యారు. ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌జిఎఫ్ అండర్ 17 కరాటే జోనల్ స్థాయి జట్టు ఎంపిక పోటీలు

మందమర్రి, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) జోనల్ స్థాయి జట్టు కరాటే ఎంపిక పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి ఎండి యాకూబ్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పోటీలకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుంచి సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, జోనల్ స్థాయిలో ఎంపికైనటువంటి విద్యార్థులు త్వరలో పెద్దపల్లి జిల్లాలో జరిగేటువంటి రాష్ట్రస్థాయి జట్టు ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలని తద్వారా రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పెద్దన్న, పిడి చిన్నక్క, నిర్వాహకులు రంగు శ్రీనివాస్, సీనియర్ కరాటే మాస్టర్లు హరికృష్ణ, వెంకటేష్, నరేష్, సాహిత్, వంశి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమమైనది

దస్తురాబాద్, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్

మండలం కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సూదం కొమురయ్య పదవి విరమణ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, మండల విద్యాధికారి గంగాధర్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నరేంద్ర బాబు, బి రమణరావులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా విలువలతో కూడుకున్నదని, సమాజ అభివృద్ధికి ఎంతోమందినీ తయారుచేసే ఒక మహోన్నత స్థానమే ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు ఒక దేశానికి అవసరమయ్యే ఎటువంటి మొహోన్నతమైన వ్యక్తులను తయారు చేయగలిగే వృత్తి ఉపాధ్యాయవృత్తి అన్నారు. ఉపాధ్యాయునిగా ఆయన ఇన్ని




సంవత్సరాలు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు... ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొమురయ్య మాట్లాడుతూ నేను ఉపాధ్యాయ వృత్తి లో పదవి విరమణ పొందాను కానీ నిజ జీవితంలో పదవి విరమణ పొందలేదని అన్నారు ఇంక నేను చేయాల్సిన సేవలు చాలా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సి ఆర్ టీ లు,మండల నాయకులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ..

## ప్రమాద రహిత సింగరేణిగా ముందుకు వెళ్లాలి

శ్రీరాంపూర్, నవంబర్ 03, సూర్య మేజర్ న్యూస్:

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆర్కె 5 గనిలో, గని అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, ఉద్యోగుల గైర్హాజరు సంబంధించిన అంశముల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, గనికి నిర్దేశించిన నవంబర్ నెల 23000 టన్నుల బొగ్గు ఉత్పత్తిని తప్పనిసరిగా సాధించాలని అలాగే గనిలో ఉద్యోగులు గైర్హాజరు ఎక్కువ అవుతున్నారని, వారి యొక్క హాజరు శాతాన్ని మెరుగుపరచాలని, ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరై వారికి కేటాయించిన విధులను రక్షణతో నిర్వర్తించాలని, గనిలో ప్రస్తుతం ఏ డిస్ట్రిక్ లలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడ ఉన్న రక్షణ ఏర్పాట్లు ఎలా ఉన్నాయి అని, గనిలో సపోర్టింగ్ సిస్టం ఏ విధంగా ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులందరికీ ప్రతిరోజు సేఫ్ ఆపరేటింగ్ సిస్టంకు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉండాలని, ప్రతి పనిలో రక్షణ ముఖ్యమని ఉద్యోగులందరినీ రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండేలా చేయాలని, గనిలో పనిముట్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, గనిలో బొగ్గు నాణ్యత పెంచడానికి కావాల్సిన అంశాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, రక్షణతో కూడిన



ఉత్పత్తి ఉత్పాదకతను సాధిస్తూ ప్రమాద రహిత సింగరేణిగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్కె 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఐఈడి అధికారి సాయి కిరణ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తానూర్ మండలం నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్

తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బేల్తారోడా



అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం

భైంసా టౌన్,అక్టోబర్ 03,సూర్య మేజర్ న్యూస్



రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని భైంసా పట్టణంలోని డిప్యూటి తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికలలో ఇస్తామన్న రిజర్వేషన్ లను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, విఠల్,బుచ్చన్న,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు సరఫర చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు నిలిపివేత

నెన్నెల మేజర్ న్యూస్

ఇందిరమ్మ ఇండ్లకు సరఫరా చేస్తున్న ఇసుక సరఫరా టోకెన్లను నిలిపివేయాలని మండల ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్లను నిలిపివేశారు. సోమవారం మండల కేంద్రంలోని టీ రోడ్డు వద్ద బెల్లంపల్లికి రావాన అవుతున్న ఇసుక ట్రాక్టర్లను నిలిపి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పేరిట అక్రమ రవాణా జరుగుతుందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక టోకెన్ల వలన బెల్లంపల్లి ట్రాక్టర్లు మాత్రమే పొందుతున్నారయని దాంతో మండలంలోని టాక్టర్లకు ఆన్లైన్లో అలాట్మెంట్లు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. కొన్ని ట్రాక్టర్లు టోకెన్ల పేరున అక్రమంగా ఇసుక రావాన చేస్తున్నాయని ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటల వరకు అదే పని కొనసాగుతుందని ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రసాద్ టాక్టర్లను తాసిల్దార్కు అప్పగించారు. దీంతో ట్రాక్టర్ యజమానులు తాసిల్దార్ కు వినతిపత్రం అందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## రాఘవేంద్ర పాఠశాల విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మందమర్రి, నవంబర్ 3, సూర్య మేజర్ న్యూస్

పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 1996-97 లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కృష్ణ గార్డెన్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 28 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అందరూ ఒకచోట చేరిన బాల్య మిత్రులందరు పరస్పరం ఆలింగణం చేసుకుని, ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకుని, చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకుని, గతంలో ఎదుర్కొన్న జీవితానుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా



విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అప్పటి గురువులను పూర్వ విదార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేనిదన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి నేరెళ్ళ వెంకటేష్ ఆటో కార్మిక సేవ ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలకు చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలను గుర్తించి అప్పటి రాఘవేంద్ర పాఠశాల గురువులు రెండోవ ప్రిన్సిపల్ శంకర్, శ్రీలక్ష్మి, భారతి, కుమార్, శ్రీదేవి, సత్య, మిట్టపల్లి మధు, సారయ్య, సాగర్ లు నేరెళ్ళ వెంకటేష్ ను ఘనంగా సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాద్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలతో ఆందోలనలో ...పత్తి రైతులు

### పిల్లల పెళ్లిళ్లు... చదువుల..పై ..పత్తి పైనే రైతుల ఆశలు...!

భీమిని, సూర్య, మేజర్ న్యూస్:

వర్షాకాలం గడిచి పో అయిన వర్షాలు వీ డటం లేదు.. ప త్తి పంట ఎరు కునే సమయం లో వర్షాలు పడుతుండటం తో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పత్తి సాగుకు కీలకమైన జిల్లా లో ని భీమిని మండలం రైతులు ప్రస్తుతం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది సైతం వే లాది ఎకరాల్లో పత్తి సాగు చేయగా, పంట చేతికొచ్చే సమయంలో వాతావరణంలో ఏర్పడిన అనూహ్య మార్పులు రైతులకు కన్నీరు తెప్పిస్తున్నాయి .. పిల్లల పెళ్లిళ్లు... చదువులు... ప త్తి పంట దిగుబడి పైనే రైతులు ఆదారపడుతారు...ఇప్పుడు ...ప త్తి ది గుబడి పై నమ్మకం సన్న గిల్లు తొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు, ఇప్పుడు మొంథా' తుఫాన్ ప్రభావం కారణంగా మండలంలో వర్షాలు కురుస్తుండటం, అదే సమయంలో తెల్లవారుజామున మంచు కురుస్తుండటంతో రైతులు పత్తి ఏరే పనులను వాయిదా వేసుకుంటున్నారు, కొనుగోళ్లు ప్రారంభమైనా వాతావరణం అడ్డంకి గా మారింది, పత్తి కొనుగోళు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. అయితే, పంట చేతికొచ్చి, కొనుగోళ్లు మొదలైన కీలక సమయంలో వాతావరణం సహకరించకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది సాధారణంగా ఈ సమయానికి పత్తి ఏరుడు జోరుగా సాగాల్సి ఉంది.మార్కెట్లో మద్దతు ధర దక్కే అవకాశం ఉండదు. తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దిగుబడులపై ప్రభావం: ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా ఇప్పటికే దిగుబడులు కొంత తగ్గిపోయాయి. ఇప్పుడు వాతావరణ మార్పుల వల్ల మిగిలిన పంట కూడా నష్టపోతామేమోనని రైతులు వాపోతున్నారు. రైతులు తాము ఏరిన పత్తిని ఇళ్లలో నిల్వ చేసినా, వాతావరణ పరిస్థితుల కారణంగా దానిని ఆరబెట్టడానికి అవకాశం లేకుండా పోయింది. అధికారులు వెంటనే తడిసిన పత్తికి మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఈసారి భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని పత్తి రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.